



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

శనివారం 8 నవంబర్ 2025 : పేజీలు 12


## రుద్రారంలో రోడ్డుపై దిగబడిన లారీ ...



పెద్దేముల్ మండల రుద్రారంలో రోడ్డులో దిగబడిన లారీ

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 07): పెద్దేముల్ మండలంలో రహదారులు ప్రమాదంగా మారాయి. రోడ్లు బాగులేక పోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం ఆత్కూర్ నుండి పెద్దేముల్‌కు వస్తున్న దారిలో లారీ రుద్రారం సమీపంలో దిగబడటంతో వచ్చె పోయే ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురయ్యారు. దీంతో దారి మల్లించి పెద్దేముల్‌తండా మీదుగా మండల కేద్రంకు వెళ్లామని ఇందూరు, ఆత్కూర్, రుద్రారం, నర్సపూర్‌తో పాటు పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. నర్సపూర్– రుద్రారం రహదారి పూర్తిగ పాడైన విషయాన్ని రుద్రారం, నర్సపూర్ గ్రామాల పాలకులు స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి దృష్టికి కూడ తీసుకెళ్లారు. ఆ సమయంలో సంబందిత అధికారులు నామ మాత్రంగా కంకర వేసి వదిలేశారు. దిని దిన కురుస్తున్న వర్షాలకు రోడ్లు బురదమయంగా మారాయి.

# ప్రమాదం ప్రభుత్వ తప్పిదమే...

- ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత
- రోడ్డు ప్రమాదంలో 19 మంది దుర్మరణం చెందారు
- చనిపోయిన ఒక్కో కుటుంబానికి రూ. కోటి పరిహారం ఇవ్వాలి
- తాండూరులో ధర్నా చేసిన వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి
- హైవే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి



మీర్జాగూడ వద్ద సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కవిత



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 07): ప్రభుత్వం తప్పిదం వల్లే 19 మంది ప్రాణాలు కోల్పోయినట్లు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తెలిపారు. శుక్రవారం చేవెళ్లలోని పట్నం మహేందం -రెడ్డి జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న క్షతగాత్రులను ఆమె పరామర్శించారు. మిగతా 2లో

## కలెక్టరేట్‌లో.. వందేమాతరం సామూహిక గీతాలాపన

### హాజరైన కలెక్టర్, అదనపు కలెక్టర్లు



వందేమాతర గీతాన్ని ఆలపిస్తున్న కలెక్టర్, ఉద్యోగ సిబ్బంది. విద్యార్థినులు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 07) : మహాకవి శ్రీబంకిమ్ చంద్ర చటర్జీ వందేమాతరం జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్‌లు చంద్రారెడ్డి, శ్రీనివాస్, డీఆర్వో సంగీత వందేమాతరం గీతాన్ని సామూహికంగా గానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు దేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఉద్యోగ, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు





యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 7): యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో విద్యుత్ తీగలు ఎత్తు మనుషులకు, పెద్ద వాహనాలకు అందేంత కిందకు ఉన్నాయి. నంది వనపర్తి -తులేఖుర్దు రోడ్డు మార్గం లోని రైస్ మిల్ దగ్గర, నంది వనపర్తి -తాటిపర్తి రోడ్డు మార్గం చెరువు కట్టపై విద్యుత్ తీగలు చేతికందే విధంగా ప్రమాదకరంగా ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరు గుతుం దోనని రైతులు భయాం దోళన చెందుతున్నారు. ఈ రోడ్డు మార్గం లో ఆర్ టి సీ బస్సు లతో పాటు, పెద్ద, పెద్ద వాహనాలు, స్కూల్ పిల్లల బస్సులు తిరుగుతుంటాయని చుట్టు పక్కల రైతులు తెలిపారు. కిందకు ఉన్న తీగలతో ముగా జీవలకు సైతం ప్రమాదం పొంచి ఉందని, వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి తీగలను సరిచేయాలని వారు కోరుతున్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి




ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 07) : రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి శుక్రవారం పరిశీలించారు. సాధారణ పరిశీలనలలో భాగంగా క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈవీఎం గోడౌన్‌కు వేసిన సీళ్లను, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపర్చిన తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి, తహసీల్దార్, వేర్‌హౌస్ ఇంచార్జి రాములు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు ఉన్నారు.

## శంషాబాద్ కూరగాయల మార్కెట్ వద్ద లారీ దగ్ధం

శంషాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 07) : శంషాబాద్ పురపాలక పరిధిలోని కూరగాయల మార్కెట్ వద్ద గల ఫ్లైఓవర్పై శుక్రవారం ఉదయం లారీ దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో కూరగాయల మార్కెట్ వద్ద గల ఫ్లైఓవర్ పై ఓలారి దగ్ధమైంది. ప్రమాదాన్ని గమనించిన డ్రైవర్ అప్రమత్తమై కిందికి దూకడంతో ప్రమాదం తప్పింది. దీంతో ఎవరికి ఎలాంటి ప్రాణాన్ని జరగలేదని ప్రమాదాన్ని గమనించిన ఇతర వాహనదారులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించి ఘటనా స్థలం వద్ద ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. సమాచారం తెలుసుకున్న ఫైర్ స్టేషన్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే లారీ ముందున్న క్యాబిన్ ముందు పూర్తిగా దగ్ధమైందని తెలిపారు.



# ప్రమాదం ప్రభుత్వ తప్పిదమే...





***మొదటిపేజీ తరువాయి...*** ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. టిప్పర్‌తో పాటు బస్సు కూడా వేగంగా ఉందని, అతివేగంతో రెండు ఒకదానికి ఒకటి ఢీకొట్టుకున్నట్లు, టిప్పర్‌లో ఓవర్ లోడ్ కంకర ఉండటం.. బస్సు ఒక భాగం డ్రైవర్ నుంచి ఆరు సీట్ల వరకు చీల్చుకుని వెళ్లినట్లు, బస్సు అద్దాలు పగిలి కంకర మొత్తం తమపై పడిందని బాధితులు కవితకు వివరించారు. కంకర తమపై పడటంతో ఊపిరి ఆడలేదని, ఊపిరి ఆడక ఎంతో మంది మృతి చెందినట్లు తెలిపారు. క్షతగాత్రులో మాట్లాడిన అనంతరం ఆమె మీర్జాగూడ వద్ద సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అంతకు ముందు ఆమె చేవెళ్లలో మీడియాతో మాట్లాడారు. రోడ్డు ప్రమాద దుర్గటన రాష్ట్రంలో అందరిని కలిచివేసిందన్నారు. ఎన్‌హెచ్ 163లో నిర్మాణ లోపాలు ఉన్నామయని, ఈ రోడ్డు రెండు వైపులా కుంగిపోయిందని. దీంతో వాహనదారులు రోడ్డు మధ్యలో నుంచి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు... ఇలా వెళడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ రోడ్డు ఏళ్ల తరబడి రిపేర్ చేయకపోవడంతోనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణకు నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయి ఏళ్లు గడుస్తున్నాయని తెలిపారు. మర్రి వృక్షాలను పరిరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కేసు వేయడం జరిగిందని, ఈ కేసును ఉపసంహరింపచేయడంలో పాలకులు ఘోరంగా విపలమైనట్లు విమర్శించారు. బీజాపూర్–హైదరాబాద్ రహదారిపై గత కొద్ది సంవత్సరాల్లోనే 300 ప్రాణాలు గాల్లో కలిసిపోయినట్లు చెప్పారు. 19 మంది ప్రాణాలు పోతే పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం.. రోడ్డు విస్తరణకోసం తాండూరులో దర్నా చేసిన 30 మందిపై కేసులు పెట్టడం దారుణమన్నారు. 30 మందిపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేవిరాడార్ కేంద్రాన్ని మంజూరు చేసినట్లు చెప్పారు. అంతకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వంలో నేవిరాడార్ స్టేషన్‌కు అనుమతులు ఇవ్వలేదన్నారు. బీజాపూర్–హైదరాబాద్ రోడ్డు చిన్నదిగా ఉందని దీనిపై రాకపోకలు విపరీతంగా పెరిగాయన్నారు. నేవిరాడర్ స్టేషన్ వచ్చాక ఈ రోడ్డుపై పెద్ద పెద్ద బండ్లు, ఎక్కువ లోడ్‌తో వెళుతున్నట్లు తెలిపారు. ఉన్న చిన్న రోడ్డు కూడా మధ్యలోకి కుంగిందని... టిప్పర్‌తో పాటు బస్సు మధ్యలోకి రావడంతోనే ప్రమాదం ఏర్పడిందన్నారు. ప్రభుత్వం హైవే రోడ్డు విస్తరణలో జాప్యం చేయడంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. హైవే రోడ్డు వేయకపోవడం ప్రభుత్వానిదే తప్పన్నారు. చనిపోయిన కుటుంబానికి రూ.7 లక్షలు ప్రకటించి చేతులు దులుపుకోవడం కాదు.. ఖచ్చితంగా మృతిని కుటుంబానికి రూ. కోటి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదానికి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఎంతో మంది గాయపడినట్లు వారికి రూ. 2లక్షలు పరిహారం ప్రకటించారు.. దీన్ని రూ.10 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. బస్సులో ప్రయాణించిన వారంతో అధిక శాతం కూలీ నాలీ చేసుకునే పేదలే ఉన్నారని తెలిపారు. గాయపడ్డ వారు వచ్చే రెండు మూడు నెలలు ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకోవాల్సి వస్తుందని, వారికి ఎలాంటి జీతం ఉండదని, వారికేమి పెన్షన్ ఇవ్వడం లేదని, ఇలాంటి పేదలకు నష్టపరిహారం కింద ఎక్కువ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చే రెండు లక్షలు మందులకు కూడా సరిపోవన్నాని, సాధ్యమైనంత వరకు పరిహారం పెంచాలని తెలిపారు. హైవే రోడ్డు పనులు దక్కించుకున్న మెగా కంపెనీ వెంటపడి రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేసేలా చూడాలన్నారు. ఆమె వెంట జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి, ముస్లీం మైనారిటీ సెల్ జాగృతి అధ్యక్షుడు ముస్తాఫా, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని టెస్కాబ్ వైస్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేసిన కొంతం మాధవ రెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( నవంబర్ 07 ) : జిల్లాలోని అన్ని గ్రామాలల్లో రైతులందరికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని శుక్రవారం రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కొంతం మాధవ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా పత్తి, వరి పంటలు వేసిన రైతులు పూర్తిగా నష్టపోయారని ,పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం అందజేయాలని,సన్న వడ్లకు, దొడ్డు వడ్లకు బోనస్ నిధులు చెల్లించాలన్నారు.సాగు భూముల రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, 2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. మండల పరిధిలోని కోహెడ పండ్ల మార్కెట్ ను వెంటనే నిర్మించాలని ఆయన కోరారు.సానుకూలంగా స్పందించిన సత్తయ్య రైతులకు కావాల్సిన సౌకర్యాలలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి.జంగా రెడ్డి, కె.నర్సింహ్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, విజయ, పద్మ, సత్తమ్మ, రేఖ, అండాలు, అంజమ్మ, నిర్మల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసి బస్సును ఢీకొట్టిన డీసీఎం వ్యాన్

- రాజేంద్రనగర్ ఆరంగర్ చౌరస్తా వద్ద ఘటన - స్వల్ప గాయాలతో బయటపడ్డ ప్రయాణికులు



శంషాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 7) : చేవెళ్ల బస్సు ప్రమాద ఘటన మరవకముందే బస్సు ప్రమాదాల పరంపర కొనసాగుతుం డడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శుక్రవారం ఉదయం ఆరంఘర్ చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది షాద్నగర్ నుంచి హైదరాబాద్ వెళుతున్న ఆర్టీసీ బస్సును వెనుకనుంచి వేగంగా వచ్చిన డీసీఎం వ్యాన్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదంలో బస్సులోని ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాడ్గులలో తీరనున్న " మురుగునీటి " ఇక్కట్లు

- మాడ్గుల, పెద్ద మాడ్గులలో సిఆర్ఆర్ నిధులు రూ. 7.75 కోట్లతో ముమ్మరంగా అంతర్గత మురుగుకాల్వ నిర్మాణ పనులు
- డ్రైనేజీ నిర్మాణపనులను పర్యవేక్షిస్తున్న పంచాయతిరాజ్ ఇంజనీరింగ్‌శాఖ ఏఇఇ అభిషేక్
- పెద్ద మాడ్గుల, మండల కేంద్రంవాసులకు తీరనున్న మురుగునీటి ఇబ్బందులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 07): మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పెద్ద మాడ్గుల ప్రజలకు మురుగునీటి కష్టాలు దూరం కానున్నాయి. గత ప్రభుత్వహాయంలో అప్పటి మాడ్గుల సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు మాడ్గుల–ఆమనగల్లు ప్రధాన రహదారి పక్కన ఉన్న కోల్ కాలువ నుండి బీసి హాస్టల్ వరకు అంతర్గత మురుగుకాల్వ నిర్మాణం చేపట్టినప్పటికి ప్రతియేటా వర్షాకాలంలో ఎగువనుండి పారే వరదనీటితో పాటు మురుగునీటితో మండల కేంద్రంలోని దిగువన ఉన్న నివాసస్థులు దుర్వాసనను భరించలేక, దోమల బెడదతో ఇబ్బందులు పడ్డారు. దీంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డిలు స్థానికులు ఎదుర్కొంటున్న మురుగునీటి ఇబ్బందులను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి వివరించడంతో స్పందించిన ఆయన మాడ్గుల మండల కేంద్రంతో పాటు, పెద్ద మాడ్గులలో అండర్‌డ్రైనేజీ నిర్మాణానికి 7కోట్ల 75లక్షల రూపాయల నిధులను సిఆర్ఆర్ గ్రాంట్ ద్వారా మంజూరుచేయడం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో గతకొన్ని రోజుల నుండి మండల కేంద్రంతో పాటు పెద్ద మాడ్గులలో అంతర్గత మురుగుకాల్వ నిర్మాణం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ పనులను పంచాయతిరాజ్ ఇంజనీరింగ్‌శాఖ సహాయ ఇంజనీర్ అభిషేక్ పర్యవేక్షిస్తున్నారు. కాగా ఆమనగల్లు నుండి కొల్కులపల్లి గేట్ వరకు గత కొన్నేండ్ల క్రిందట నిర్మించిన డబుల్‌రోడ్డులో భాగంగా ఈ రహదారిలోని ఆమనగల్లు మండలం జంగారెడ్డిపల్లి, మాడ్గుల మండలం అవురుపల్లిలో మాత్రమే విస్థరణతో నూతనంగా సిసి రోడ్డును నిర్మించగా మాడ్గుల మండల కేంద్రంతో పాటు పెద్ద మాడ్గుల, నర్సాయపల్లి, కొల్కులపల్లి గ్రామాలలో నేటికి రోడ్డు విస్థరణ చేపట్టలేదు. అయినప్పటికి పెద్దమాడ్గులతో పాటు మండల కేంద్రంలోని కొంత భాగం రోడ్డు విస్థరణ చేపట్టకుండనే అండర్‌డ్రైనేజీ నిర్మాణం చేపడుతుండడంతో అసలే ఇరుకుగా వున్న ఈ రహదారిలో నిత్యం వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాశ్రేయస్సును కాంక్షించి అంతర్గత మురుగుకాల్వ నిర్మాణం చేపడుతుండడంతో మురుగునీటి కష్టాలు తీరడం ఆనందకరమే అయినప్పటికి రోడ్డు విస్థరణ, నూతనంగా సిసిరోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో భవిష్యత్తులో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు శరామామూలేనని స్థానికులు పేర్కొంటున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్07) : నేడు శనివారం ఆమనగల్లు పట్టణం తోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎలక్ట్రిసిటీ ఏఈ ఒక ప్రకటనలు లోతెలిపారు. పట్టణంలోని 33/11 కేవీ సబ్ స్టేషన్ లో కొత్తగా ఏబి స్విచ్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని ఫీడర్ల గ్రామాలు అయినా ఆమనగల్లు, విఠాయిపల్లి, జంగారెడ్డిపల్లి, మంగళపల్లి, ముర్తుజపల్లి, చింతపల్లి గ్రామాలతోపాటు, ఇండస్ట్రీలకు విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# ఎస్పీ ఆఫీసులో ఘనంగా “వందే మాతరం” జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను నిర్వహించాము....




## జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 07):**

దేశభక్తి, ఐక్యత, జాతీయ గౌరవానికి ప్రతీకగా నిలిచిన “వందే మాతరం” జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకుని, వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో “వందే మాతరం” గీతం 150 సంవత్సరాల వేడుకలను జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు, పోలీస్ అధికారులు,డిపిఓ సిబ్బంది,హోం గార్డ్స్ అధికారులు అందరూ సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించడం జరిగింది. అనంతరం ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ “వందే మాతరం” గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి



ప్రేరణగా నిలిచిందని, ఈ గీతం భారత మాత పట్ల ఉన్న భక్తి, త్యాగం, మరియు దేశాభిమానానికి ప్రతీక అని తెలిపారు. ఈ వేడుకలు ప్రతి భారతీయునిలో దేశభక్తిని, ఐక్యతను, జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవభావాన్ని పెంపొందించాలని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి ,ఏఆర్ డిఎస్పి వీరేష్ ,ఏఓ ఖజామోహెూయోద్దీన్,డిఎస్బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు , ఆర్ఐ లు అంజాత్ పాషా,డేవిడ్,ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు,డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే

# ధాన్యం ను అమ్ముకోవాలి

**ప్రభుత్వమద్దతు ధరలు పొంది, దళారులకు దూరంగా ఉండాలి**

**ధాన్యం కొన్న 48గంటల్లోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుంది**

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ వెల్లడి**




**తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 07):**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలోనే రైతులు తమ ధాన్యలను అమ్ముకొని మద్దతు ధరలు పొందాలి అని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని డీసీఎంస్ గోదాల్లో శుక్రవారం నాడు ఆయన వివిధ శాఖ ల అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి మక్కా జొన్న, వరి, కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు దళారులను ఆశ్రహించి నష్ట పోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతుధరలు పొందాలి అని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 129వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సీజన్ లో ఒక్క లక్షపదిహేను వేల మెట్రిక్ టన్నుల మేరకు వరి ధాన్యం రానున్నట్లు ఆశిస్తున్నాము అని అన్నారు. ఇరవై ఆరు లక్షల యాభై ఏడు వేల మేరకు గన్ని బాగ్స్ సిద్ధంగా పెట్టినట్లు చెప్పారు. మరో నాలుగు వేల రెండు వందల వరకు తాడు పత్రీలు కూడా సిద్ధంగా ఉన్నాయి అని చెప్పారు. రైతుల నుండి వరి ధాన్యం ను కొనుగోలు చేసిన 48గంటల్లోనే వారి ఖాతాలల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. సన్నలకు ఐదు వందల రూపాయలమేరకు బోనస్ కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రధాన కొనుగోలు కేంద్రాల్లో మరికొన్ని పరికరాను అందుబాటులో పెట్టినట్లు పేర్కొన్నారు. రైతులు కూడా నాణ్యత తో కూడిన ధాన్యం ను తెచ్చి అమ్మకాలు జరుపాలి అని అన్నారు. తమ తమ పొలాల్లోనే ధాన్యం ను అరబెట్టుకొని తేవాలి అని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నీ చర్యలు తీసుకోవాలి అని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా స్థాయి అధికారులు మోహన్ కృష్ణ, సుదర్శన్, తాండూరు వ్యవసాయశాఖ ఇంచార్జి ఎడి కొమరయ్య, ఉమ్మడి రంగ రెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చెర్మన్ రవి గౌడ్, తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, యాలల సొసైటీ చెర్మన్ సురేందర్ రెడ్డి, తాండూరు డీసీఎంస్ మేనేజర్ సలామ్ పాషా, సిబ్బంది చిన్నయ్య, మజీద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్. తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

**కీసర,మేజర్ న్యూస్,(నవంబర్ 7):**



దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం కమిషనర్ వెంకట్ రెడ్డి నిర్వహించారు. కాలనీ అంతటా చెత్త తొలగింపు, డ్రెయిన్‌ల శుభ్రపరిచే పనులు, రోడ్ల శుభ్రత తదితర కార్యక్రమాలను శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రతి కాలనీ పరిశుభ్రతపై మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ప్రజల సహకారంతో దమ్మాయిగూడను మరింత స్వచ్ఛంగా, హరితంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు కొనసాగుతాయి” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి, ఆదిత్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి, పారిశుధ్య కార్యక్రమంలో సుమారు 30మంది పారిశుధ్య కార్మికులు, ఒక జెసిబి మరియు రెండు ట్రాక్టర్లు పాల్గొని విస్తృతంగా పనులు నిర్వహించారు.



## బుయ్యని వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దోమ మండల హెచ్.పి గ్యాస్ డీలర్ దంపతులు.....

**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 07):**

తాండూర్ ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి (బిఎస్ఆర్) సరళా రెడ్డి దంపతుల కుమారుడు బ్రిజేష్ రెడ్డి వివాహ వేడుకల్లో దోమ హెచ్.పి గ్యాస్ డీలర్ విష్ణు వర్ధన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వరుడు బ్రిజేష్ రెడ్డి ను ఆశీర్వదించి,వారికి డీలర్ దంపతులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డితో దోమ మండల హెచ్.పి గ్యాస్ డీలర్ విష్ణువర్ధన్ రెడ్డి దంపతులు సరదాగా కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గ్రామ బిజెపి కార్యకర్తలు....

**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 07):**

దొమ మండలపరిధిలో ని బొంపల్లి గ్రామంలో బిజెపి మాజి మండల ఉపాధ్యాక్షుడుబోయిని నరేష్ తండ్రి బోయిని వెంకటయ్య అనారోగ్య కారణంగా స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ బిజెపి కార్యకర్తలు వారి కుటుంబాని పరమర్శించి 10.000/ రూపాయలు ఆర్థిక సహాయం చెయండంజరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు బొంగ్గు మల్లేష్ యాదవ్, గ్రామ బిజెపి కార్యకర్యలు తదితరులు పాల్గొన్నారు.



# వందేమాతర గీతాన్ని ఆలపించిన సీనియర్ సిటిజన్స్

గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 07) వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని సీనియర్ సిటిజన్స్ ఉదయం వ్యాయామ సమయంలో వందేమాతర గీతాన్ని సామూహికంగా పాడారు.



# మహేశ్వరంలోఅభివృద్ధికి మారు పేరు సబితాఇంద్రారెడ్డి

▶▶ సబితారెడ్డిపై అనుచిత వాఖ్యలు సహించేది లేదు ▶▶ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, సురసాని సురేందర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్( నవంబరు 07): మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధికి మారుపేరుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ప్రజలకు గుర్తిండిపోయారని మహేశ్వరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు జి.లక్ష్మీనర్సింహారెడ్డి ఎస్.సురేందర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్‌ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ...సబితారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అందెల శ్రీరాములు యాదవ్ వెంటనే బహిరంగా క్షమాపణలు చేప్పాలని డిమాండ్ చేశారు. చేవేళ్ల రోడ్డు ప్రమాదం కారణంగా చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే పోలీసు అకాడమి నుండి చేవేళ్ల రోడ్డు ఆగిపోందన్నారు. కానీ బీజేపీ నాయకులు బాధ్యతారహితంగా మాట్లాడు తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై సబితారెడ్డి ఎంపిగా ఉండి ఆరోపణలు చేయడం భావ్యం కాదన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో మూడు పర్యాయాలు ఉన్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఏటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని విమర్శించారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి సబితారెడ్డి చలువే అన్నారు. శ్రీరాములు యాదవ్ నోరు అదుపులో పెట్టుకోవాలని,లేకుంటే ప్రజలే నీకు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. శ్రీరాములు చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కితీసుకుని బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిచో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ డి.చంద్రశేఖర్,జిల్లా డైరెక్టర్ పొట్టి అనంద్, మాజీ సర్పంచ్‌లు డిల్లీ గణేష్, డేరంగుల జంగయ్య, నాయకులు సరికొండ వెంకటేష్ గౌడ్, బర్కం వెంకటేష్, బొక్క దీక్షిత్‌రెడ్డి, గొర్రెంకల రామకృష్ణ, ఎడ్ల ఉదయ్, రాములు నాయక్, గాదే రవి, పాల్గొన్నారు.

# నార్సింగ్ మున్సిపాలిటీలో వందేమాతరం గీతం ఆలాపన



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 07)వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా. ప్రతి ఒక్కరు వందేమాతర గేయాన్ని పాడాలి అని దేశ ప్రధాని పిలుపుమేరకు. శుక్రవారం నార్సింగ్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ అధికారులు సిబ్బంది వందేమాతర గీతాన్ని ఆలపించారు.

# వివాహ వేడుకకు హజరైన రామక్రిష్ణారెడ్డి..



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 7): తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ మేనకోడలు మరియు నార్సింగి ఏసిపి రమణగౌడ్ కుమార్తె వివాహా వేడుక నార్సింగి అడ్రస్ కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించగా వివాహ వేడుకకు మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామక్రిష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించడం జరిగింది.

# మృతుల కుటుంబాలకు నష్టపరిహారం

## –తనపై తప్పుడు ప్రచారం మానుకోవాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 7): రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు, గాయపడిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని మిర్జాగూడ గేట్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కర్ణాటక రాష్ట్ర, గుల్బర్గా, షెడం తాలూకా భానూర్ గ్రామానికి చెందిన నాగమణి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ. 7లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగమణి కుటుంబ సభ్యులను రూ. 7లక్షల చెక్కు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదంలో 19 మంది ప్రాణాలు పోవడం బాధాకరమని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలియగానే తాను సంఘటన స్థలానికి వెళ్లి సహాయ చర్యలో పాల్గొనడం జరిగిందన్నారు. ఆన్‌లైన్ పెపర్లు, యూట్యూబ్ ఛనళ్లు తనపై తప్పుడు ప్రచారం చేశాయన్నారు. సోషల్ మీడియాలో తనను కావాలనే టార్గెట్ చేసి వైరల్ చేస్తున్నాయన్నారు. మీడియా ప్రజల బాగుకోసం కృషి చేయాలన్నారు. తాను మంత్రులతో కలిసి చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి, పట్నం మహేందర్‌రెడ్డికి వెళ్లి జరిగిన సంఘటన విషయాలు వివరించడం జరిగిందన్నారు. హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయని, తొందరలోనే పనులు పూర్తవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ కృష్ణయ్య, తాండూర్ డిపో మేనేజర్ సురేష్‌కుమార్, మాజీ జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతిక్రిష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, నాయకులు రవీందర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా గౌతమ్ మోడల్ స్కూల్‌లో స్పోర్ట్స్ డే...



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 7): మనికొండ మున్సిపల్‌లోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ డే కార్యక్రమాకి ముఖ్య అతిధిగా మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్ధులు చదువుతో పాటు ఆటలు కూడా ఎంతో ముఖ్యమని, శరీర దృడత్వాన్ని పెంచడమే కాకుండా మానసికంగా, శారీరకంగా బలంగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ భానుషా, స్కూల్ డీన్ భరద్వాజ, ఉపాధ్యాయులు, విద్యార్ధులు త దితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంతో గ్రామీణ పేదలకు ఎంతో మేలు

▶▶ మక్తగూడలో ఏఐజి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు ▶▶ ముఖ్య అతిధిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూధన్ రెడ్డి




కొత్తూర్, మేజర్‌న్యూస్ (నవంబర్ 07): ఉచిత వైద్య శిబిరాలతో గ్రామీణపేదలకు ఎంతో మేలు కలుగుతుందని కొత్తూర్ మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూధన్ రెడ్డి అన్నారు. కార్పొరెట్, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు మారుమూల ప్రాంతాలలో పేదల ఆరోగ్యసంరక్షణకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేయడం అభినంధణీయమని ఆయన పేర్కొన్నారు.కొత్తూరు మండలం మక్తగూడ గ్రామంలో శుక్రవారం ఏఐజి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ శిబిరానికి మాజీ ఎంపిపి పిన్నింటి మధుసూధన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై లాంఛనంగా శిబిరానిన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలన్న తపనతో మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి మక్తగూడలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేయటం హర్షణీయమన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు దువ్వూర్ నాగేశ్వరరావు, ఆనంద్, కులకర్ణి, మాజీ సర్పంచ్‌లు కాట్న రాజు, రవి నాయక్, మాజీ ఉపసర్పంచ్‌లు నర్సింహ్మారెడ్డి, దశరథ్‌నాయక్, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, నాయకులు జయేందర్‌రెడ్డి, బోకుల రాజు, రాములు గౌడ్, శ్రీరాములు, దయానంద్ రెడ్డి, శ్రీను, నరేందర్, సుధాకర్, దయ్యాల పాండు, దయ్యాల శ్రీను, యాదయ్య, గోపాల్ నాయక్, రాజు గౌడ్, శివరాజ్, శంకర్ నాయక్, శ్రీను, రవి నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతర గేయానికి 150 యేళ్లు....



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 7): ఎంతో ప్రతిష్టాత్మకమైన వందేమాతరం గేయం 150వ వార్షికోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మణికొండ మున్సిపల్ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఆద్వర్యంలో వందేమాతరం గేయం ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, డి.ఈ.ఈ. శివసాయి, ఏ.ఈ.ఈ సంజయ్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.

# నెత్తురోడుతున్న మేడ్చల్ జాతీయ రహదారి

**ఉవ్వెత్తున ఎగసిన ప్రజల ఆగ్రహ జ్వాలలు నత్తనడకన సాగుతున్న పనులపై తీవ్ర ఆందోళన**

**. మూడునెలల్లో 20 ప్రాణాలు బలిద కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**మేడ్చల్, మేజర్ న్యూస్, (నవంబర్ 7):** మేడ్చల్ పట్టణం గుండా సుమారు పది కిలోమీటర్ల మేర విస్తరించిన జాతీయ రహదారి ఇప్పుడు ప్రమాదాల పాలిటి మారింది. గత కొంతకాలంగా రహదారి విస్తరణ, ఫ్లైఓవర్ పనులు కొనసాగుతున్నప్పటికీ, పనుల నాణ్యత లేకపోవడం, ఆలస్యంగా సాగడం వల్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ మొదట రహదారి వెడల్పు పూర్తి చేసి, ఆ తర్వాత ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ప్రారంభించాల్సి ఉండగా, సరైన ప్రణాళిక లేకుండా ముందుగా ఫ్లైఓవర్ పనులు ప్రారంభించడం వల్ల రహదారి ఇరుకుగా మారి వాహన రాకపోకలు తీవ్రంగా అంతరాయం కలిగిస్తున్నాయి. నిత్యం వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరుగుతుండగా, సాధారణ ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. గత మూడు నెలల్లోనే సుమారు 20 మంది ఈ జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. మరణించిన వారి కుటుంబాలు ఇంటి పెద్దదిక్కును కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ, అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ పరామర్శించకపోవడం బాధితుల్లో ఆవేదన రేకెత్తిస్తోంది. ఇప్పటివరకు ఎవరికి నష్టపరిహారం చెల్లించలేదని బాధితులు వాపోతున్నారు. ప్రజలు ఆగ్రహంతో జాతీయ రహదారిపైకి దిగి నిరసన తెలిపారు. “ఎమ్మెల్యే, ఎంపీ, అధికారులు ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ప్రజల ప్రాణాలకు విలువ లేదా? ఎన్నికల సమయంలో మాత్రమే ఓట్లు అడగడానికి వస్తారా?” అని ప్రశ్నించారు.స్థానిక ప్రజలు జాతీయ రహదారి కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, పనులను వేగవంతం చేయకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# మైనర్ బాలిక పై లైంగిక దాడికి పాల్పడిన ఆటో డ్రైవర్......

## సహకరించిన మరో వ్యక్తి

## ఇద్దరిపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

**వికారాబాద్,మేజర్ న్యూస్ (నవంబర్ 07):**

వికారాబాద్ జిల్లా దేవరంపల్లి అడవిలో మానవత్వాన్ని కలిచివేసిన ఘటన చోటుచేసుకుంది. హాస్టల్లోదించమని తల్లిదండ్రులు ఆటో డ్రైవర్ కు అప్పగించిన మైనర్ బాలికపై ఆటో డ్రైవర్ వాహెద్ ఘాతుకానికి పాల్పడ్డాడు.పోలీసుల సమాచారం మేరకు మర్పల్లి మండలానికి చెందిన ఆటో డ్రైవర్ వాహెద్, బాలికను హాస్టల్ కు తీసుకెళ్తానని చెప్పి మార్గమధ్యలో అడవికి దారి మళ్లించాడు. అక్కడ బాలికపై లైంగిక దాడి జరిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘాతుకానికి ఆటో డ్రైవర్ వాహెద్ తో పాటు మరో వ్యక్తి నర్సింలు కూడా సహకరించినట్లు పోలీసులు తెలిపారు. ఇద్దరిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన మోమిన్ పేట్ పోలీసులు, ఘటన స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు.స్థానికులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిందితులపైకఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# కార్తీక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 07)** చేవెళ్ల బస్సు ఘటనలో సబితా ఇంద్రారెడ్డి కుమారుడు కార్తీక్ రెడ్డి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిపై ప్రయోగించిన పదజాలని వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ముందుగా చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...2022 సంవత్సరంలో రోడ్డుకు నిధులు కేటాయింపు జరిగినప్పుడు ఈ రాష్ట్రంలో ఉన్నది టిఆర్ఎస్ ప్రభుత్వమే కదా ఆ ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా మీ అమ్మగారు లేరా, చేవెళ్ల ఎమ్మెల్యే,ఎంపీ,పరిగి, వికారాబాద్, తాండూర్ ఎమ్మెల్యేలు మీ పార్టీ వారు కాదా అని వ్యాఖ్యానించారు. వీరందరూ నిరంతరం ఇదే రోడ్డుపైన ప్రయాణం చేసేవారు కదా, అప్పుడు మీ రాజకీయ స్వలాభం కోసం మీ భూములు కాపాడుకోవడం కోసం రోడ్డు పనులు జరగకుండా అడ్డుకున్నది మీరే కదా అని విమర్శించారు. ఈ విషయాన్ని చేవెళ్ల ప్రజలు, రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగిన రోజు మీ అమ్మగారికి అక్కడ ప్రజలు బహిరంగంగా అడ్డుకున్నా విషయం తెలియదా, కార్తీక్ రెడ్డి మీ చెవులు పనిచేయలేవా అని మండిపడ్డారు, ఆ సంఘటన కప్పిపుచ్చడానికి కేసీఆర్ కేటీఆర్ దగ్గర మార్కులు సంపాదించి వారి మెప్పు పొందడానికి బిజెపి ఎంపి గారిపై చిన్న పెద్ద తేడా లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నావ్ కదా, అదే భాష మీపైన మేము ప్రయోగిస్తే మీరు తట్టుకోగలరా అని వ్యాఖ్యానించారు. రాజకీయ విమర్శలను వ్యక్తిగత విమర్శలుగా తీసుకొస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదన్నారు.నీకు ప్రజలపై విశ్వాసం ఉంటే ప్రజా సమస్యలపై పోరాడు అంతేకానీ ఎంపీ గారిపై చేసిన వాక్యాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని అదేవిధంగా ఎంపీ గారికి వెంటనే బహిరంగ క్షేమపన చెప్పాలి లేనియెడల తీవ్ర పరిణామాలు ఎదురుచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంలో దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్, బిజెపి సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బృంగి హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్, ఎన్నికల కో కన్వీనర్ మల్లేష్, హరికృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..



# దేశభక్తి జ్వాలలు రగిలించిన వందేమాతర గేయం



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 07) :** దేశభక్తిని చాటిచెప్పే విధంగా పోచారం మున్సిపాలిటీలో వందేమాతర గేయాలపన ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది భారతీయుల హృదయాల్లో జాతీయ చైతన్యాన్ని రగిలించిన గేయం వందేమాతరమని మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ అన్నారు.శుక్రవారం ఉదయం మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో సిబ్బందితో కలిసి వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక గేయాలపన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...ఈ గేయాన్ని బంకింఛంద్ర ఛటర్జీ నవంబర్ 7, 1875లో రచించారని, స్వాతంత్ర్య సమరయోధులందరికీ ఇది ప్రేరణగా నిలిచిందని గుర్తు చేశారు. దేశభక్తి, ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించే ఈ గేయం తరతరాలకు ప్రేరణనిస్తున్నదని నిత్యానంద్ అన్నారు. పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్, ఘట్‌కేసర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, విద్యా సంస్థలలో వందేమాతరం గేయాన్ని సామూహికంగా ఆలపించారు.

# మౌలాలి రైల్వే స్టేషన్ కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ ( నవంబర్ 07)**



: హైదరాబాద్ మౌలాలి రైల్వే స్టేషన్ కు బహుజన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు ఇవ్వాలని గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగోని వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడలో తన వ్యక్తిగత కార్యాలయంలో శుక్రవారం విలేకర్లతో వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ...తాబేదారులు, జమీనుదారులు, జాగీర్దారులు, దొరలు చేసిన దురాగతాలను గమనించి బహుజన హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయుడని తెలిపారు. 1675లో సర్వాయిపేటలో రాజ్యాన్ని స్థాపించి, ఖిలాషాపూర్‌ను రాజధానిగా చేసుకుని, గెరిల్లా సైన్యాన్ని ఏర్పరచి వేలాది మంది సైనికులతో అనేక కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీనం చేసుకున్నారని గుర్తుచేశారు. పాపన్న గౌడ్ మొగల్ సామ్రాజ్య విస్తరణను అడ్డుకున్న మొదటి ధీరుడు అని తెలిపారు. మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ ముస్లిం పాలనకు ముగింపు పలికినట్లే, తెలంగాణలో మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడి శివాజీకి సమకాలికుడిగా నిలిచిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన అన్నారు. ఇంత గొప్ప చరిత్ర కలిగిన మహానుభావుడి పేరును మౌలాలి రైల్వే స్టేషన్ కు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి లేఖ రాయనున్నట్లు వెల్లడించారు.

# బోడుప్పల్ లో వందేమాతరం గీతం ఆలాపన....

**మేడిపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 07):**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వందేమాతరం గీతం150 వసంతాలు పూర్తి సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయ సిబ్బంది,స్థానిక ప్రజలందరూ కలిసి సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా కమిషనర్ శైలజ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల త్యాగాలను ధైర్యసాహసాలను కీర్తించి వారి నుండి ప్రేరణ పొంది సిబ్బంది కూడా నిజాయితీ నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ రావు కార్యాలయ సిబ్బంది వార్డు అధికారులు, పాల్గొన్నారు.

# అనుమతి లేకుండ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 07): మాడ్గుల మండలం అందుగుల వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టివేసి ట్రాక్టర్ డ్రైవర్, యజమానిపై కేసులు నమోదు చేసినట్లు మాడ్గుల సి.ఐ వేణుగోపాల్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం శుక్రవారం మండల పరిధిలోని అందుగుల శివారులో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు గ్రామసమీపంలోని వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండ ఇసుకను తరలిస్తున్న టిఎస్31ఎ7978 నంబర్ గల ట్రాక్టర్‌ను గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించగా విచారణ అనంతరం అక్రమంగా ఇసుక తరలింపుకు పాల్పడుతున్న ట్రాక్టర్ డ్రైవర్ పోతులపల్లి రాజు, ట్రాక్టర్ యజమాని ముదిగొండ ఈదమయ్యలపై కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ తెలిపారు.



# మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న కె.ఎస్ రత్నం

## -ట్రాక్టర్ డ్రైవర్‌ను జడ్పీచైర్మెన్ చేసింది పట్లోళ్ల కుటుంబమే : మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 7): ట్రాక్టర్ డ్రైవర్‌గా ఉన్న కె.ఎస్ రత్నంను జడ్పీచైర్మెన్ చేసింది పట్లోళ్ల కుటుంబమేనని, పట్లోళ్ల కుటుంబాన్ని విమర్శించేస్థాయి నీది కాదని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు ధ్వజమెత్తారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ....3సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఓడిపోయిన కె.ఎస్ రత్నం మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని, ఆయన జడ్పీచైర్మెన్‌గా ఉన్నప్పుడు రోడ్లన్ని దారుణంగా ఉన్నాయన్నారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రోడ్లు బాగుంటే ప్రమాదాలు జరుగుతాయని మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు. బీఆర్ఎస్ ఎంపీగా ఉండి రోడ్డు మంజూరు చేయించింది తానే అని చెప్పుకుంటున్న ఆయన రోడ్డు కాలయాపన కావడానికి కూడా ఆయనే కారణమన్నారు. కె.ఎస్ రత్నం స్థాయిని మించి మాట్లాడుతున్నారని, ఆయన ఈ స్థాయిలో ఉండడానికి పట్లోళ్ల కుటుంబమే కారణమన్నారు.స్థాయిని మించి మాట్లాడొద్దని హితవు పలికారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య 12ఏళ్ల నుంచి చేవెళ్ల ప్రజలకు చేసిందేమిలేదని, నియోజకవర్గంలోని రోడ్లన్ని అధ్వానంగా మారాయన్నారు. ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో అర్థం కావడం లేదని, బీఆర్ఎస్ అంటూ చెప్పుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయంలోనే హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిని మంజూరై భూసేకరణ జరిగి భూబాధితులకు డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. విస్తరణ పనులు జరిగే సమయంలో ఎన్నికలు రావడంతో ఆలస్యం జరిగిందన్నారు. సీఎం, స్పీకర్ ఈ దారిలోనే వెళ్తారని, సీఎం అనుకుంటే 6 నెలల్లో రోడ్డు పూర్తి చేయొచ్చన్నారు. ప్రమాద బాధిత కుటుంబాలకు సాయం చేయాలే తప్పా శవ రాజకీయాలు మానుకోవాలని సూచించారు. మృతుల కుటుంబాలకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, నాయకులు ప్రభాకర్, రామాగౌడ్, ఎల్లయ్య, మాణిక్యరెడ్డి, రాఘవేందర్‌రెడ్డి తదితరులున్నారు.

## మైసిగండి మైసమ్మ గుడిలో ఘనంగా సహస్ర చండీయాగం





కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 07): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయ, శివాలయ, రామాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈనెల 10వరకు కొనసాగే ఉత్సవాలలో భాగంగా శుక్ర వారం ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళీ, కార్య నిర్వాహణాధికారిణి స్నేహలతల అధ్వర్యంలో అమ్మవారికి సహస్ర ఛండీ యాగాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండే కాకుండ సమీప జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివ చ్చారు. ఈసందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఆర్.పి జ్యోతి, ఉత్సవ నిర్వాహకులు అరుణ్‌నాయక్, భాస్కర్ నాయక్, ఆలయ అర్చక, ఉద్యోగులు మాధారం యాదగిరిగౌడ్, బి. చంద్రయ్య, బీచ్యనాయక్, భాను ప్రకాష్, వెంక టర మణ, కృష్ణ , శ్రీనివాస్, రాములు వివిధ ప్రాంతాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గేయం స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

## జాతిని జాగృతం చేసిన గీతం వందేమాతరం





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్07) స్వాతంత్ర్య సమరంలో జాతిని జాగృతం చేసి సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించిన గీతం వందేమాతరం అని అధికారులు, యూత్ సభ్యులు కొనియాడారు. శుక్రవారం వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలలో తో పాటు, బిజెపి ఆధ్వర్యంలో సామూహిక వందేమాతర గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని బంకింగ్ చంద్ర చటర్జీ 18 75లో రచించి 18 82లో ఆయన నవల ఆనందమఠంలో ఈ గీతం ప్రథమంగా ప్రచురించబడింది అని వారు కొనియాడారు. స్వాతంత్ర సమరానికి ఈ గీతం ఆధ్యాత్మిక నినాదంగా మారిందని వారు చెప్పారు, 150 ఏళ్ల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వందేమాతరం పాటకు 150 సంవత్సరాలు పూర్తి కావడంతో దేశవ్యాప్తంగా ఘనమైన సంస్మరణ ఉత్సవాలు నిర్వహించబడ్డాయని వారు ఈ సందర్భంగా సామూహిక వందేమాతర ఆలాపనలలో పాల్గొన్నారు, దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, సాంస్కృతిక స్థలాలు, ప్రజలు ఒకేసారి వందేమాతరం గీతలాపన చేశారు. అదేవిధంగా ఆంగ్లేయుల బానిస సంకెళ్ల నుండి విముక్తి పొందేందుకు జాతిని జాగృతం చేసి దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించింది వందేమాతరం గీతం అని కొనియాడారు. కార్యక్రమాలలో ఎంపీడీవో కుసుమ మాధురి, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఎం ఈ ఓ పాండు,ఏఈ అభిషేక్, ఉపాధ్యాయులు జయసుధ, సీనియర్ అసిస్టెంట్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ప్రసన్న లత, మున్సిపల్ మేనేజర్ ఆంజనేయులు, ఇంచార్జ్ రమేష్, ఉపేందర్ రెడ్డి, అఫ్రోజ్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, రమేష్ హాఫీజ, పార్వతమ్మ, నాయకులు శ్రీశైలం, లక్ష్మణ్, శ్రీకాంత్ సింగ్ రవి రాథోడ్ ,సభ్యులు యాదయ్య, గిరిందర్ రెడ్డి, మల్లేష్, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## సామూహికంగా ఆలపించిన జాతీయ గేయం వందేమాతరం



కందుకూరు,మేజర్‌న్యూస్ (నవంబర్ 07): భారత దేశ స్వాతంత్ర్య సమరంలో జాతిని జాగృతం చేసిన రచయిత బంకించంద్ర చటర్జీ రచించిన‘ వందేమాతరం’ జాతీయ గేయానికి’ 150 ఏళ్లు నిండాయి. ఈసందర్భంగా శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తాహసీల్దార్ గోపాల్, ఎంపీడీపీ సరిత, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది ఉదయం 10 గంటలకు సామూహికంగా ఆలపించారు. ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో వందేమాతరం గీతం ఆలపించారు.

# జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిదే ఘన విజయం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డితో కలిసి కాంగ్రెస్ అభ్యర్థికి మద్ధతుగా ఎన్నికల ప్రచారానికి తరలివస్తున్న పార్టీ శ్రేణులు
- జూబ్లిహిల్స్ నియోజకవర్గ ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు పట్టం కట్టనున్నారు
- వివరాలు వెల్లడించిన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 07): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆ నియోజకవర్గ ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించనున్నట్లు ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం బికెఆర్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలిసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్ధతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు ఆయన వివరించారు. ఈసందర్భంగా ఏ కాలనీకి వెళ్ళినా అక్కడి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటువేసి నవీన్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని బాహాటంగా పేర్కొంటున్నారని, విపక్ష పార్టీల మాయమాటలు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు విశ్వసించడం లేదని బికెఆర్ తెలిపారు. ఈనెల 11న జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందినవారితో పాటు బడుగు, బలహీనవర్గాల ప్రజలంతా చేతిగుర్తుకు ఓటువేసి నవీన్‌యాదవ్ గెలుపుకు పాటుపడతారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, ఎల్.ఎన్.రెడ్డి, వివిధ మండలాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# దాతల సహకారం అభినందనీయం

## ప్రధానోపాధ్యాయులు ఎం.దేవేందర్



కందుకూరు, మేజర్ న్యూస్(నవంబర్ 07): ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారం అభి నందనీయమని ప్రధా నోపాధ్యాయులు ఎం. దేవేందర్ అన్నారు. మండలంలోని పులిమామిడి ప్రాథమిక పాఠశాలలో బోరుమోటర్ పాడైపోవడంతో మాజీ వార్డు సభ్యులు సిహెచ్ అంజయ్య తన సహకారంతో బోరు మోటర్ బాగు చేయించారు.దీనితో పాఠశాలకు సీసీ కెమెరాలు ఇప్పించడానికి కృషి చేస్తానని చెప్పడంతో పాఠశాల, విద్యార్థులు, తల్లిదండ్రుల తరపున అంజయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. మన బడిని మనం సంర క్షించుకుందాం, పాఠశాలలో వస్తువుల జాగ్రత్తగా ఉంచుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు.

# ధాన్యం కొనుగోలు సజావుగా కొనసాగాలి

## సివిల్ సప్లైస్ కమిషనర్
## రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్,(నవంబర్, 7):**
ఖరీఫ్ 2025 26 పంట సీజన్‌లో ధాన్యం కొనుగోలు కార్యక్రమం సజావుగా సాగేందుకు సివిల్ సప్లైస్ కమిషనర్ ఈరోజు అన్ని జిల్లాల పౌరసరఫరాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ జిల్లాల వారీగా ధాన్యం కొనుగోలు పురోగతిని సమీక్షించి, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. FAQ ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, కనీస మద్దతు ధర (MSP) చెల్లింపులు ఆలస్యం కాకుండా రైతుల ఖాతాల్లో సమయానికి జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద వడ్లు దింపే సమయంలో తక్షణమే అన్లోడింగ్ పూర్తిచేయాలని, ఆలస్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా స్థాయి అధికారులు ప్రతిరోజూ కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ, తక్షణ సమస్యలను పరిష్కరించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యక్రమం కొనసాగించేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు. ధాన్యం తరలింపు, నిల్వ, రవాణా అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో తగిన సదుపాయాలు, కొలిచే పరికరాలు, తడిపొలాల వద్ద వడ్లు ఎండించుకునే ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని సూచించారు. జిల్లా తరపున పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు పూర్తయ్యాయని, రైతులు ఎటువంటి ఇబ్బంది లేకుండా వడ్లు అమ్ముకునే పరిస్థితులు కల్పించినట్లు వారు కమిషనర్‌కు వివరించారు.



# "వందే మాతరం" ఘనంగా గానం

**... బంకిమ్ చంద్ర రచనకు 150 ఏళ్లు కలెక్టరేట్‌లో అధికారుల ఉత్సాహం**

**... దేశభక్తి జ్యోతి మళ్లీ రగిల్చిన వందే మాతరం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్ 7):**
జాతీయ గీతం "వందే మాతరం" రచయిత బంకిమ్ చంద్ర ఛటర్జీ రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఘనంగా సామూహిక గానం నిర్వహించారు.జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, టీఎస్సీఎస్ కళాకారులు పాల్గొన్నారు.దేశభక్తి వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో అందరూ ఏకకంఠంతో "వందే మాతరం" గేయాన్ని ఆలపించారు. గీతం ముగిసిన అనంతరం సభలో దేశభక్తి నినాదాలు మార్మోగాయి.ఈ సందర్భంగాజిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ,..."వందే మాతరం మన దేశ స్వాతంత్ర్యోద్యమానికి ఆత్మ. యువత ఈ గేయంలోని త్యాగం, జాతీయత స్ఫూర్తిని గుండెల్లో దించుకోవాలి," అని పేర్కొన్నారు. "1875లో బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన ఈ గేయం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి చిహ్నంగా నిలిచింది. 1905లో స్వదేశీ ఉద్యమం సమయంలో ఈ గీతం



దేశవ్యాప్తంగా ప్రజల్లో దేశభక్తి జ్వాలను జ్వలింపజేసింది," అని రాధిక గుప్తా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, టీఎస్సీఎస్ కళాకారులు పాల్గొని దేశభక్తి భావాలను పునరుద్ధరించారు.



# వందేమాతరం గీతం ప్రాధాన్యతను చాటి చెప్పేందుకే సామూహిక గీతాలాపన:సిఐ ఆంజనేయులు

**కీసర,మేజర్ న్యూస్,(నవంబర్ 7):**



వందేమాతరం గీతం ప్రాధాన్యతను చాటి చెప్పేందుకే సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కీసర సిఐ అర్కపల్లి ఆంజనేయులు పేర్కొన్నారు. మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం కీసర పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్సై, సిబంధితో వందేమాతరం గీతాన్ని సామూహిక గానం చేశారు. ఈ సందర్భంగా సిఐ ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు ఈ గీతం ఎంతగానో దోహదపడుతుందని, వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలోఎసై లు నాగరాజ్, హరిప్రసాద్, లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్స్, సిబంది పాల్గొన్నారు.

# శిక్షణ, ఉపాధి కోసం గిరిజన యువత పేర్లు నమోదు చేసుకోవాలి

## జిల్లా ఎస్టీ వెల్ఫేర్ ఆఫీసర్ పద్మజ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(నవంబర్,07):**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో గిరిజన నిరుద్యోగ యువతకు శిక్షణా, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్టీ వెల్ఫేర్ ఆఫీసర్ పద్మజ తెలిపారు. డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (DEET) మరియు ట్రైకార్, హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి లాగిన్ ఆధారిత డ్యాష్‌బోర్డ్ యాక్సెస్‌ను రూపొందించారని ఆమె వివరించారు. ఈ డ్యాష్‌బోర్డ్ ద్వారా అభ్యర్థుల నమోదు, శిక్షణా పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ, "గిరిజన నిరుద్యోగ యువత తప్పనిసరిగా తమ వివరాలను http://deet.telangana.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి. ఈ ప్లాట్‌ఫారమ్ ద్వారా తగిన ఉపాధి అవకాశాలు, శిక్షణా ప్రోగ్రామ్‌లు సులభంగా అందుబాటులోకి వస్తాయి" అని సూచించారు.అభ్యర్థుల రిజిస్ట్రేషన్ మరియు పర్యవేక్షణను సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఆమె తెలిపారు.

# డివైడర్‌పైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

**మేడ్చల్, మేజర్ న్యూస్, (నవంబర్, 7):**
మేడ్చల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు డివైడర్‌పైకి దూసుకెళ్లిన ఘటన ముత్తంగి వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. మేడ్చల్ నుండి ఇస్నాపూర్ వైపు బయలుదేరిన బస్సు ఔటర్ రింగ్ రోడ్ దాటిన అనంతరం ముత్తంగి వద్ద ఎడమ వైపున కార్లు నిలిచివుండటంతో, డ్రైవర్ బస్సును కుడివైపు మలుపు తిప్పాడు. ఈ క్రమంలో డివైడర్ పక్కన రాపిడి కారణంగా టైరు పగిలి, స్టీరింగ్ కుడివైపుకు లాగడంతో బస్సు డివైడర్‌పైకి ఎక్కిపోయింది. ఆ సమయంలో బస్సులో ఉన్న ప్రయాణికులంతా క్షేమంగా ఉన్నారని, రోడ్డుపై వెళ్తున్న ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగలేదని మేడ్చల్ డిపో మేనేజర్ ఏ. సుధాకర్ తెలిపారు. బస్సుకు స్వల్ప గీతలు తప్ప పెద్దగా ఎలాంటి నష్టం జరగలేదని ఆయన వెల్లడించారు.

# ఘనంగా బిర్సా భగవాన్ జయంతి



**చౌడాపూర్,మేజర్ న్యూస్ ( నవంబర్ 07 ):** చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి పిలుపు మేరకు కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప ఆధ్వర్యంలో బిర్సా భగవాన్,భారతీయ ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు,జానపద నాయకుడు బిర్సా ముండా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం రోజు విద్యార్థులకు బిర్సా ముండాపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బసప్ప మాట్లాడుతూ బిర్స ముండా గిరిజన జాతికి చెందినవాడు,19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్,ఝార?ండ్ అటవిక ప్రాంతాల్లో బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడని అన్నారు. 22 ఏళ్ల వయసులోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించారు. తద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడని కొనియాడారు. ఇతడి గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉండడం గొప్ప విషయమని,ఈ విధంగా సత్కరింపబడిన ఏకైక గిరిజన జాతి నాయకుడు బిర్సా ముండా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## చేవెళ్ల బస్సు ప్రమాద బాధితులకు

# రూ.కోటి పరిహారం ఇవ్వాలి ....

**గాయపడ్డ వారికి పది లక్షలు ఇవ్వాలి**

**ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన**

**సంఘటన జరిగిన తర్వాత రోడ్ల మరమ్మత్తు సోయిలేని ప్రభుత్వం**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**యాలాల, మేజర్ న్యూస్:(నవంబర్ 07) :** చేవెళ్ల బస్సు ప్రమాద సంఘటనలో మరణించిన 19 మందికి ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా యాలాల మండలము పేర్కంపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన ముగ్గురు అక్కచెల్లెళ్ల కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ చేవెళ్ల బస్సు ప్రమాదం జరగడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆమె రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ప్రమాదం జరిగిన తర్వాత రోడ్లు మరమ్మత్తు చేపట్టడం ఏమిటని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముందే ఈ రోడ్డు మరమ్మత్తు చేపట్టితే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని,19 మంది కుటుంబాలు రోడ్డున పడేవి కావని కవిత పేర్కొన్నారు.




## రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ కబడ్డీ పోటీలకు మోత్కూర్ పాఠశాల విద్యార్థిని శ్రావణి ఎంపిక....

**విద్యార్థిని అభినందించిన పాఠశాల అధ్యాపకుల బృందం.**




**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 07):** దోమ మండల పరిధిలోని మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థిని పి. శ్రావణి రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగిందనీ పాఠశాల ప్రధానోపాధ్యాములు మల్లేశ్వర్ తెలిపారు. ఈ నెల నవంబర్ 8,9,10తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే కబడ్డీ యూ-17 బాలికల విభాగంలో పాల్గొంటుందన్నారు. ఈ పోటీలలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుండి ప్రాతినిత్యం వహించడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థిని శ్రావణినీ గ్రామస్తులు,తోటి స్నేహితులు,ఉపాధ్యాయుల బృందం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటీ పి.నర్సిములు గౌడ్,ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## తల్లీ తండ్రిని కోల్పోయిన ఆడకూతుర్లకు అండగా ఉందాం

**బీజేపీ నేత రమేష్ కుమార్ వెల్లడి**



**తాండూరు ,మేజర్ న్యూస్ (నవంబర్ 07):** తాండూరు నియోజకవర్గం యాలల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు ఆడకూతుర్లకు అండగా ఉందాం అని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పరి రమేష్ కుమార్ పేర్కొన్నారు. చేవెళ్ల దగ్గర జరిగిన బస్ ప్రమాదంలో హాజీపూర్ గ్రామానికి బందెప్ప, లక్ష్మి లు మృతి చెందిన విషయం తెలిసిందే. వారికి ఇద్దరు ఆడపిల్లలు ఉండడంతో శుక్రవారం నాడు వారి గ్రామానికి వెళ్లి వారిని పరామర్శించారు. వారికి కావాల్సిన నిత్యావసర వస్తువులు అందజేశారు. పెద్ద అమ్మాయి ని పదవ తరగతి పరీక్ష లు రా హిస్తా అని, ప్రభుత్వం అమ్మాయి కి ఉద్యోగభరోసా కల్పించాలి అని పేర్కొన్నారు. ఈ విషయం గురించి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి. ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లుతా అని రమేష్ కుమార్ పేర్కొన్నారు. రమేష్ వెంట బీజేపీ పార్టీ నేతలు కృష్ణ ముదిరాజ్, బద్రు,తదితరులు ఉన్నారు.

## శ్రీనివాస కాలనీ పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకున్న హైడ్రా

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 07):** చౌదరిగూడ లో కబ్జాకు గురైన పార్కు స్థలాన్ని హైడ్రాధికారులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాస కాలనీ సర్వేనెంబర్ 726, 727, 729 లోని 400 గజాల పార్కు స్థలం కబ్జాకు గురికావడంతో ఆ కాలనీవాసులు హైడ్రాను ఆశ్రయించగా కబ్జాకు గురైన పార్కు స్థలంలో కట్టడాలను శుక్రవారం కూల్చివేసి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా హైడ్రాధికారులకు కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.

### సైబర్ క్రైమ్, సిడిఆర్ అనాలిసిస్‌పై వికారాబాద్ జిల్లా

# పోలీసులకు ఒకరోజు వర్క్‌షాప్.....





### జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 07):**

వికారాబాద్ జిల్లా పోలీసులకు సైబర్ క్రైమ్, కాల్ డేటా రికార్డు (%జణ=%) అనాలిసిస్‌పై జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో (%ఖుజ%) నిపుణులతో ఒకరోజు ప్రత్యేక వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.... నేటి ఆధునిక యుగంలో సైబర్ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే పోలీసు సిబ్బంది తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. కాల్ డేటా రికార్డు (సిడిఆర్) విశ్లేషణ ద్వారా నేరాలను ఛేదించడంలో మరింత వేగం, స్పష్టత సాధ్యమవుతుందని వివరించారు. జిల్లాలో సైబర్ క్రైమ్ సంఘటనలను గణనీయంగా తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలు, ముఖ్యంగా ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాల్సిన ఆవశ్యకత గురించి అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ ,ఎస్.శ్రీనివాసులు (డిఎస్పి, డిటిసి ), శ్రీనివాస్ రెడ్డి (డిఎస్పి వికారాబాద్), జానయ్య (డిఎస్పి, డిసిఆర్‌బి వికారాబాద్) తో పాటు, సిఐ అధికారులైన ఎన్. శ్రీధర్ రెడ్డి (కోడంగల్), ఎస్.శ్రీనివాస్ రెడ్డి (పరిగి), జి.వెంకట్ (మోమిన్ పేట్), మరియు వై. నాగేశ్ (కరణ్ కోట్) హాజరయ్యారు. వీరితో పాటు 09 మంది ఎస్.ఐ.లు, 02 మంది హెచ్.సి.లు, మరియు 19 మంది పి.సి.లు సహా మొత్తం 34 మంది పోలీసు సిబ్బంది ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని శిక్షణ వివరాలను తెలుసుకున్నారు.

# ముదిరాజ్ కుటుంబాలకు అండగా ఉంటాము.......

**దోమ,మేజర్ న్యూస్ (నవంబర్ 07):**



ముదిరాజ్ కుటుంబాలకు అండగా ఉం టానని సంఘం గ్రామ అధ్యక్షుడు బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం దోమ మం డల పరిధిలోని బొంపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన బోయిని వెంకటయ్య ముదిరాజ్ గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఆయన ముదిరాజ్ సంఘం నేతలతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ. 9వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోళ్ల సురేష్, ముదిరాజ్ సంఘం ప్రధానకార్యదర్శి యాదయ్య ముదిరాజ్, సంఘం నేతలు బోయిని జంగయ్య, మడుగు నర్సిములు, బోయిని కృష్ణయ్య, గుడిసె బాబు, మడుగు వెంకటయ్య, బుగ్గయ్య, గోపాల్, శ్రీనివాస్, గుడిసె రాములు, ఆంజనేయులు, పెంటయ్య, పుల్లయ్య, రాజు, నవీన్, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో వందేమాతరం గీతాలాపన

**పాల్గొన్న కలెక్టర్ ప్రతీక్ జైన్,అధికారులు**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 07):**




భారత జాతీయ గీతం వందేమాతరం,రచన 150 వ వార్షికోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులతో కలిసి సామూహిక వందేమాతరం గీతాలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్,సుధీర్, డిప్యూటీ కలెక్టర్ చంద్ర కిరణ్,డి ఆర్ ఓ మంగ్లీ లాల్ , కలెక్టరెట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగ పంట దిగుబడి పై రైతులకు శిక్షణ కార్యక్రమం



**చౌడాపూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 07 ):**

చౌడాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం వారు చౌడాపూర్ మండల పరిధిలోని రైతులకు మండల వ్యవసాయ విస్తరణ అధికారి పరిమళ ఆధ్వర్యంలో వేరుశనగ పంటల దిగుబడి, యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మరియు శాస్త్రవేత్త టి.రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కిలో విత్తనానికి 1 గ్రా. టెబ్యుకొనజోల్ 2 డి.ఎస్, 3 గ్రా. మాంకోజెబ్ పొడి మందు పట్టించాలన్నారు. కాండం కుళ్ళు వైరస్ తెగులు ఆశించే ప్రాంతాలలో 2.0 మి.లీ.ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్ ను 7 మి.లీ.నీటిలో కలిపి ఒక కిలో విత్తనానికి పట్టించాలి అని అన్నారు. వేరుపురుగు ఉధృతి ఎక్కువగా ఆశించే ప్రాంతాలలో 6.5 మి.లీ.క్లోరిపైరిఫాస్ తో విత్తన శుద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు. వరి మాగాణుల్లో లేక కొత్తగా వేరుశనగ సాగు చేసేటప్పుడు ఎకరాకు సరిపడే విత్తనానికి 200 గ్రా.రైజోబియం కల్చరుని పట్టించాలన్నారు. వేరుకుళ్ళు,మొదలు కుళ్ళు మరియు కాండము కుళ్ళు తెగుళ్ళు ఎక్కువగా ఆశించే పరిస్థితులలో కిలో విత్తనానికి 10 గ్రా.ట్రైకోడెర్మా విరిడిని పట్టిస్తే మంచి ఫలితాలు పొందవచ్చు అన్నారు. అలాగే వేరుశనగ పంటలో ఆశించే శనగ పచ్చ పురుగు,పొగాకు లద్దె పురుగు మరియు వేరు పురుగు యొక్క గుర్తింపు లక్షణాలు వాటి యొక్క నివారణ గురించి తెలిపారు. అదేవిధంగా రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త బి.రాజా మధు శేఖర్ మాట్లాడుతూ సమగ్ర ఎరువుల యాజమాన్యము గురించి రైతులకు వివరించారు. భూసార పరీక్షను అనుసరించి ఎరువుల మోతాదును నిర్ణయించుకోవాలి అన్నారు. ఆఖరు దుక్కిలో ఎకరాకు 3 - 4 టన్నుల పశువుల ఎరువును వేసుకోవాలి అలాగే మొత్తం భాస్వరం,పొటాష్ ఎరువులను విత్తే సమయంలోనే వేసుకోవాలి అని రైతులకు తెలిపారు. ఎకరానికి 100 కిలోల సూపర్ ఫాస్పేట్, 33 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ మరియు 18 కిలోల యూరియాను విత్తే సమయంలోనే వేసుకోవాలి అన్నారు. విత్తిన 30 రోజుల తర్వాత తొలి పూత దశలో మరో 10-15 కిలోల యూరియాను వేసుకోవాలి అన్నారు. ఎకరానికి 200 కిలోల జిప్సమ్ ను, పూత దశ పూర్తయి ఊడలు దిగే సమయంలో మొదళ్ళ దగ్గర వేసి మట్టితో కప్పాలి అని అన్నారు. విత్తిన 45 రోజుల తర్వాత ఎటువంటి అంతర సేద్యం చేయరాదు అన్నారు. నేల ద్వారా సంక్రమించే తెగుళ్ళను నివారించుటకు 2 కిలోల ట్రైకోడెర్మా విరిడి అనే జీవ శిలీంద్ర నాశనిని 100 కిలోల పశువుల ఎరువులో కలిపి 10 రోజులు మాగబెట్టి ఆఖరి దుక్కిలో వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీ కుమారి నీటి యాజమాన్యం గురించి వివరించారు. వేరుశనగ పంటలో ఊడలు దిగే దశ నుండి కాయలు ఊరే వరకు నీరు సక్రమంగా తగు మోతాదులో అందించాలన్నారు. నీటిని తుంపర్లు ద్వారా ఇచ్చినట్లయితే దాదాపు 25 % నీరు ఆదా అయి అధిక దిగుబడి మరియు నాణ్యమైన కాయలు పొందవచ్చు అన్నారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి పరిమళ శాస్త్రవేత్తలు తెలిపిన మెలకువలను పాటించి మేలైన దిగుబడులు పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత..

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 07)**

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బండవెల్లికిచర్ల శివారులోని కొలువైన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రశాంతమైన వాతావరణంలో స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఆర్ఐ రవీందర్ చారి, ఖాజా, ఆలయ అర్చకులు పాండు శర్మ తదితరులు ఉన్నారు.



## గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధుడి మృతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 07): కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం కాలినడకన జాతీయ రహదారిని దాటుతున్న 60యేండ్ల వృద్ధుడిని గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో సదరు వృద్ధుడు అక్కడికక్కడే మృతిచెందినట్లు కడ్తాల్ సి.ఐ గంగాధర్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామానికి చెందిన చిన్నయ్య (60) శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రానికి వచ్చి స్థానిక సందర్శిని హోటల్ సమీపంలో హైద్రాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిని కాలినడకన దాటుతుండగా హైద్రాబాద్ వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టడంతో చిన్నయ్య తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందడం జరిగిందని సి.ఐ తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలు ఎవరు లేనందున మృతుడి సోదరుడి కుమారుడు శేరి మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వెల్లడించారు. వృద్ధుడి మరణానికి కారణమైన గుర్తుతెలియని వాహనాన్ని కనుకునేందుకు క్రైమ్ టీం రంగంలోకి దిగి సిసి ఫుటేజ్ పరిశీలన, ఇతర ఆధారాలను వెలికితీస్తున్నట్లు సి.ఐ గంగాధర్ వివరించారు.

# కాలం చెల్లిన కళ్యాణలక్ష్మి చెక్కులు – ఆందోళనలో లబ్ధిదారులు

- రెవెన్యూ అధికారుల ఉదాసీనత మూలంగా జూలై 30న జారీ చేయబడ్డ చెక్కులు లబ్ధిదారులకు అక్టోబర్ 23న ఎమ్మెల్యే కసిరెడ్డి చేతులమీదుగా పంపిణీ
- బ్యాంకుల్లో జమచేసుకున్న చెక్కులకు కాలపరిమితి ముగిసినందున బ్యాంకర్లు వాపస్ తీసుకెళ్ళమంటున్నట్లు వాపోతున్న లబ్ధిదారులు
- బ్యాంకర్లు రిటర్న్ చేసిన చెక్కులను తహసీల్దార్ కార్యాలయంలో అందజేస్తే రెన్యూవల్‌కు పంపుతాం : తహసీల్దార్ వినయ్‌సాగర్




కాలపరిమితి ముగిసిన కళ్యాణలక్ష్మి పథకం చెక్కు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 07): పేదింటి ఆడబిడ్డల పెళ్ళీలకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల ద్వారా 100116 రూపాయల ఆర్థిక తోడ్పాటునందిస్తుండగా మాడ్గుల మండలంలో కళ్యాణలక్ష్మి చెక్కులను బ్యాంకుల్లో జమచేసుకున్న లబ్ధిదారులు వాటి కాలపరిమితి ముగిసి చెల్లకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 63మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి పథకం చెక్కులు సంబంధితఅధికారులు ఈ యేడాది జూలై 30న జారీ చేయగా అట్టి చెక్కులను అక్టోబర్ 23న స్థానిక రైతువేదికలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అయితే ఈ చెక్కులు జారీ అయినప్పటి నుండి మూడు నెలల కాలపరిమితి మాత్రమే చెల్లుబాటులో ఉంటుండడంతో గతనెల 23న చెక్కులు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వ సెలవుల నేపథ్యంలో చెక్కులను బ్యాంకుల్లో జమచేసుకోవడానికి కొంత జాప్యం జరిగిందని తెలిపారు. దీంతో తమ చెక్కుల కాలపరిమితి ముగిసినందున వాపస్ తీసుకెళ్ళమని బ్యాంకర్లు పేర్కొంటుండడంతో దిక్కుతోచడం లేదని పలువురు లబ్ధిదారులు మేజర్‌న్యూస్‌తో వాపోయారు. దీంతో మాడ్గుల తహసీల్దార్ విజయ్‌సాగర్‌ను మేజర్‌న్యూస్ ఫోన్‌ద్వారా వివరణ కోరగా కొందమంది లబ్ధిదారులు తమ చెక్కులు బ్యాంకుల్లో రిటర్న్ అయినట్లు తమదృష్టికి తెచ్చారని, లబ్ధిదారులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన పనిలేదని, బ్యాంకర్లు రిటర్న్ చేసిన కళ్యాణలక్ష్మి చెక్కులను తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగిని విజయకు అందజేస్తే ఉన్నతాధికారులకు సమాచారం అందించి రెన్యూవల్‌కు పంపిస్తామని బదులిచ్చారు.

## డా. ఎం. రామచందర్ జీకి విద్యాశాఖ సంచాలకుల ఘన సత్కారం

"విద్యార్థుల సృజనాత్మకత, భాషా నైపుణ్యాల పెంపులో విశిష్ట కృషికి గౌరవప్రద సత్కారం"



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 07):తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యా సంచాలకులు, సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ డా. ఈ. నవీన్ నికోలస్ ఐఏఎస్, విద్యారంగంలో విశిష్ట సేవలందించినందుకు డా. ఎం. రామచందర్ జీని ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు ప్రశంసాపత్రం శాలువాతో ఘనంగా సత్కరించారు. డా. రామచందర్ జీ, తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తూ, కందిలి అనే విద్యార్థుల సృజనాత్మక రచనల సంకలనాన్ని మార్గనిర్దేశం చేస్తున్నారు.లిసృజనాత్మకతే విద్య యొక్క అసలు లక్ష్యం.. డా. నవీన్ నికోలస్‌లిఈ సందర్భంగా మాట్లాడుతూ..డా. రామచందర్ జీ లాంటి ఉపాధ్యాయులు విద్య యొక్క అసలైన లక్ష్యాన్ని వెలుగులోకి తెస్తున్నారు. వారు ప్రతి విద్యార్థిలో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, భావ వ్యక్తీకరణను మేల్కొలుపుతున్నారు. కథలు, కవితల ద్వారా తమ ఆలోచనలను వ్యక్తపరచడం నేర్చుకున్నప్పుడు విద్యార్థులు జీవితాన్ని లోతుగా అర్థం చేసుకుంటారు, అని అన్నారు. లికందిలి' %–% విద్యార్థుల ఆలోచనా వెలుగును రగిలించే దీపికలికందిలి పత్రిక విద్యార్థుల భాషా ప్రతిభను వెలికి తీస్తూ, విద్య, సాహిత్యం, భావనల సమ్మేళనంగా నిలుస్తుందని డా. రామచందర్ జీ తెలిపారు.కందిలి అనేది విద్య, సాహిత్యం, జీవితాల సమ్మేళనానికి ప్రతీక. అది విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, ఆలోచనా వెలుగును రగిలించే దీపికలా నిలుస్తోంది," అని ఆయన తెలిపారు.విద్యా రంగంలో నిబద్ధతకు ప్రతీకగా కార్యక్రమం ఈ సత్కారం విద్యా రంగంలో నిబద్ధత, సృజనాత్మకత, ప్రేరణకు ప్రతీకగా నిలిచిందని విద్యా వర్గాలు అభిప్రాయపడ్డాయని కొనియాడారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయమే లక్ష్యం



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 07):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని విజయం వైపు నడిపిం చేందుకు కాంగ్రెస్ శ్రేణులు దూకుడుగా రంగంలోకి దిగాయి. రహమత్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బి ఎం సి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ప్రజలను "చేయి గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్‌ను మెజారిటీతో గెలిపించండి అని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం అని పారిజాత నర్సింహారెడ్డి అన్నారు.జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి, పారదర్శకత, సేవాభావం కలిగిన నాయకుడు కావాలిని, నవీన్ యాదవ్ ఆ లక్షణాల సమాహారం ఉందన్నారు. చేయి గుర్తు ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుంది, అని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణుల ఉత్సాహంతో ప్రచారం ఉత్కంఠభరితంగా కొనసాగింది.కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సిద్ధేశ్వర చారి, గిరి ముదిరాజ్, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వందే మాతరం 150వ వార్షికోత్సవం



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 07):తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు వందే మాతరం జాతీయ గీతం 150వ వార్షికోత్సవంను మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొని "వందే మాతరం" గీతాన్ని సమూహంగా ఆలపించారు.దేశభక్తి, ఐక్యతకు ప్రతీకగా కార్యక్రమంలో పాల్గొన్న వారు జాతీయ గీతం పాడుతూ దేశభక్తి పట్ల గౌరవాన్ని వ్యక్తం చేశారు.వందే మాతరం గీతం భారత స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణగా నిలిచిందని, ఆ గీతం మన సాంస్కృతిక గర్వానికి ప్రతీక అని కమిషనర్ నాగమణి పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజల్లో ఉత్సాహం,స్థానికులు, మహిళా సిబ్బంది, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకకు విశేషంగా స్పందించారు.

దేశభక్తి వాతావరణంలో కార్యక్రమం ముగిసిందిని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సంరెడ్డి నాగేందర్ రెడ్డి, వివిధ శాఖల సిబ్బంది, మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్‌లో నో సోషల్ మీడియా అవగాహనా కార్యక్రమం

"సోషల్ మీడియా ప్రభావంపై విద్యార్థుల్లో చైతన్యం"

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 07):నేటి యువతలో వేగంగా పెరుగుతున్న సోషల్ మీడియా వినియోగం వల్ల ఏర్పడుతున్న ప్రతికూల ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్, బండగ్ పేట్‌లో "నో సోషల్ మీడియా" అవగాహనా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు సోషల్ మీడియా దుష్ప్రభావాలు, దాని వల్ల సమాజంలో చోటుచేసుకుంటున్న మార్పులపై సృజనాత్మకంగా నృత్య ప్రదర్శనల ద్వారా సందేశాత్మక అవగాహన కల్పించారు. ఈ ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.తల్లిదండ్రుల బాధ్యత కూడా ముఖ్యమే..అనిఈ సందర్భంగా లార్డ్స్ గ్రూప్ చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ..సోషల్ మీడియా సరైన విధంగా వినియోగిస్తే విద్యకు సహాయకం, కానీ అదుపు తప్పితే అది పిల్లల భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది. తల్లిదండ్రులు పిల్లలపై సక్రమ పర్యవేక్షణతో బాధ్యత వహించాలి,అని సూచించారు.వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సోషల్ మీడియా వినియోగంలో నియంత్రణ, సమయపాలన ఎంతో అవసరమని విద్యార్థులకు ప్రత్యేకంగా సూచించారు.విద్యార్థుల సృజనాత్మకతకు ప్రశంసలు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న యువత

–స్వంత డబ్బులతో రోడ్డుపై గుంతలు పూడ్చివేత





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 7)ః చేవెళ్ల మండలం చన్‌వెల్లి గ్రామ యువత మానవత్వం చాటుకున్నారు. గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయమై గ్రామ ప్రజలు పడుతున్న బాధలను చూసి చన్‌వెల్లి గ్రామ యువత మంచి మనస్సుతో రూ. 5వేల చొప్పున చందలు వేసుకొని మట్టితో గుంతలను పూడ్చారు. రైతులు పండించిన పంటలను మార్కెట్‌కు తరలించేందుకు గుంతలతో నిత్యం ఇబ్బందుతు పడుతున్నారు. పాఠశాలలకు, కళాశాలలకు, వివిధ వ్యాపారలకు వెళ్లే ప్రజలు ప్రతి రోజు నరకయాతన చూస్తున్నారు. రోడ్డును బాగు చేయాలని పలుమార్లు అధికారులను కలిసిన పట్టించుకోవడం, రోడ్డు మంజూరైందని కాంట్రాక్టర్ పనులు చేసేందుకు ముందుకురావడం లేదని అధికారులు చెబుతున్నారని యువత వాపోయారు. గ్రామంలోని ఏ ఒక్కరు గుంతలతో ఇబ్బందులు పడి ప్రమాదాలకు గురికాకూడదని యువత స్వంత డబ్బులతో మట్టిపోయించి గుంతలను పూడ్చారు. యువత చేసిన మంచి పనికి గ్రామస్తులు అభినందించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి చన్‌వెల్లి గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని వేడుకున్నారు.

# మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు

–వెల్స్పున్ ఆధ్వర్యంలో ఉపాధిపై అవగాహన కార్యక్రమం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 7)ః మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే వెల్స్పున్ ఫౌండేషన్ ఉద్దేశ్యమని వెల్స్పున్ ఫౌండేషన్ సీఎస్ఆర్ఎం హెడ్ కె.సురేఖ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ, షాబాద్ మండల పరిధిలోని మద్దూర్ గ్రామాల్లో వెల్స్పున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అలీప్ సంస్థ సహకారంతో మహిళలకు ఎక్స్పుజర్ టూర్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో 30మంది మహిళలు పాల్గొన్నారు. జూట్ బ్యాగ్స్ తయారీ ప్రింటింగ్, ఎంబ్రాయిడరీ, టైలరీంగ్, స్టీమ్ ఐరన్ మిషన్, ఎలాస్టిక్, కైయూ మిషన్ యూనిట్లు, చేపల పెంపకం, చిక్కి, బిస్కేట్ తయారీ, డిగ్రే టేబుల్ కవర్లు, పేపర్ మరియు ఆకు ప్లేట్ల వంటి తయారీ విభాగాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మహిళలకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. పరిశ్రమల స్థాపన, యంత్రాల వినియోగం, స్వయం ఉపాధి అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో వెల్స్పున్ ఫౌండేషన్ మరిన్ని గ్రామాల మహిళలకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు.

# నిజాలకు దూరంగా కవుల లోకం!!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః కవులు వేరు. వారి సాహిత్యం వేరా?మరి కవిత్వంలో కన్పించే ఆదర్శాలు,జీవితం నిజంలో ఎక్కడా కన్పించదు. మరి ఎందుకు ఈ కవులు రాస్తున్నారు.. అబద్దాలు చెబుతున్నారు.ప్రజలకు దూరం అవుతున్నారు? –అంటూ కవి 'ఆర్ద్ర' తన అభిప్రాయాలను మేజర్‌న్యూస్‌తో పంచుకున్నారు....కవులేమిటి ప్రతిదీ తెగ పొగిడేస్తారు...ఉత్ప్రేక్ష! ఉన్నది ఉన్నట్లు చెప్పరా?!అంతరంగాలతో పనేమిటి వీరికి?తెర వెనుక లోతుల్ని చెబుతారు!ముఖాముఖి కన్పిస్తున్నప్పుడు కన్పించనిది వీరికెలా కన్పిస్తుంది!పక్కోడే మనకు శత్రువు..వీరికి లోకమంతా స్నేహమే ఎలా?అక్షరాల్లో కన్పించే ప్రేమ.మరి వారి జీవితాల్లో చూపరేమిటి..వైవిధ్యం?!కన్పించేది ఒక్కటే ఐతే ఇన్ని వ్యాఖ్యానాలెందుకు?సముద్రంలో ఈదడం దేనికి?

# తీరిన రోడ్డు చింత...!

**బీటీ రోడ్డుపై గుంతలు..**
**పూడ్చిన ఎస్ఐ సుజిత్, కాంగ్రెస్ నేత కొత్తపల్లి భాస్కర్ రెడ్డి**
**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు, ఆయా గ్రామాల ప్రజలు**




**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

వామ్మో ఆ రోడ్డా.., ఆ రోడ్డు అంటేనే ప్రయాణికులు జంకుతుండేది.. అది ఎందుకో తెలుసా.. గుంత రోడ్డు కాబట్టి.. ఆ రోడ్డే.. గంగ్వార్ నుంచి అల్లాదుర్గం వరకు వెళ్లే ఆ రోడ్డు. ఆ రోడ్డు చింత.. కొంతతీరింది.. అది ఎట్ల అంటారా.. అది నిజమానండి.. రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి తే కొంతైనా తీరినట్లే కదా.. అదే చేయించారు... హద్నూర్ ఎస్ఐ సుజిత్, కాంగ్రెస్ నేత కొత్తపల్లి భాస్కర్ రెడ్డిలు. కాగా అల్లాదుర్గం -మెటల్‌కుంట ఆర్ అండ్ బి బీటీ రోడ్డుపై, జహీరాబాద్ నుంచి బీదర్ వైపు వెళ్లే



రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో వర్షం పడితే చాలు.. అవి చెరువులా కనిపిస్తున్నాయి. వాహనదారులకు ఎంత లోతు ఉందో తెలియడం పరిస్థితి ... ఈ రోడ్డుపై ఎక్కడ ఏ గుంత గుంత ఉందో.. ఎటు స్టీరింగ్ తిప్పాలో అర్థం కాని గుంతలు ఉన్నాయి. ఈ రోడ్డుపై వెళ్తుంటేనే ఇదేం రోడ్డు.. దీన్ని పట్టించుకునే నాథుడే లేడని పలువురు ప్రయాణికులు అనే వారు.. కాని ఇప్పుడు గుంతల రోడ్డు కాస్త.. సాఫ్ రోడ్డుగా మారింది. దీంతో ఈ రోడ్డు గుండా వెళ్తున్న ప్రయాణికులు హమ్మయ్యా.. ఇప్పుడు కొంత నయమైంది లే.. ఈ గుంతలు పూడ్చం వల్ల అంటూ పలువురు ప్రయాణికులు వారు చేసి పనితీరు పట్ల అభినందిస్తూ.. హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రయాణికులు జాగ్రత్తగా వెళ్లండి..**

**కాంగ్రెస్ నేత కొత్తపల్లి భాస్కర్ రెడ్డి**

ఈ రోడ్డుపై గతంలో ఎంతో మందికి గాయాలయ్యాయి.



అందుకు ఈ రోడ్డుగుండా వెళ్లాలంటేనే అరి చేతిలో ప్రాణాలు పెట్టుకొని వెళ్లేవారు. కాని ఈ రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చుడంతో ప్రయాణికులు కొంతవరకు ఇబ్బందులు లేకుండా వెళ్లేందుకు వెసులు బాటు కలిగినట్లైంది. అందుకుప్రయాణికులు తమతమ గమ్యాస్థానాలను చేరుకునే వరకు జాగ్రత్తగా వెళ్లాలని వాహనదారులను కోరారు. ఈ విషయాన్ని ప్రతి వాహనదారుడు గమనించి వెళ్లాలన్నారు.

# హాజీపూర్ అక్కా చెల్లెళ్లను అండగా ఉంటాం



## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**యాలాల మేజర్ న్యూస్:(నవంబర్ 07)**

మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందెప్ప.లక్ష్మీలు లక్ష్మినారాయణపూర్ గ్రామం చెందిన అఖిలరెడ్డి కూడా ఆర్టీసీ ప్రమాదంలో మృతి చెందగా హాజీపూర్ తల్లిదండ్రులు కోల్పోయిన కూతుళ్లు భవాని,శివలీలు అనాథులుగా మారారు.ఈ విషయంపై కవిత మాట్లాడుతూ అక్కా చెల్లెళ్లకు అండగా ఉంటామని అన్నారు. వారి చదువు,వసతి,ఇళ్లు ఇతర విషయాలపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడడం జరుగుతుందని అన్నారు. ఖచ్చితంగా వారి కుటుంబానికి కూడా అండగా ఉంటామన్నారు.కవిత వెంట తాండూరు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మి వెంకటయ్య, బీఆర్ఎస్ మహిళ నాయకురాలు శకుంతల దేశ్ పాండే, జాగృతి జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు తదితరులు ఉన్నారు.

# జాతీయ గీతానికి 150 సంవత్సరాలు

## ముఖ్య అతిథిలుగా పాల్గొన్న మండలాల అధికారులు, విద్యార్థులు



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

జాతీయ గీతాన్ని మహాకవి బంకిన్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం జహీరాబాద్ పట్టణం, న్యాల్కల్, ఝారసంగం, మొగుడంపల్లి, కోహీర్, జహీరాబాద్ మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒక్కటే అని గర్వంగా చెబుతుందని, ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి విద్యార్థి ఈ భావనను మనసులో నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలు మరింత బలపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ గీతం ద్వారా దేశసేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ గేయానికి 150 ఏళ్లు..

**పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో వందేమాతరం గీతాలాపన**

**వందేమాతరం గేయాన్ని ఆలపించిన నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావు**



**మేడిపల్లి ,మేజర్ న్యూస్( నవంబర్ 07):**

స్వాతంత్ర పోరాటంలో ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపి బ్రిటీష్ పాలనకు చరమగీతం పాడడంలో వందేమాతరం గీతం కీలక పాత్ర పోషించిందని పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కమిషనర్ టీఎస్ వి ఎన్ త్రిలేశ్వర్ రావు అన్నారు.ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో వందేమాతరం గీత 150 వ స్మరణ సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలందరూ కలిసి సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించినట్లు కమిషనర్ టి ఎస్ వి ఎన్ త్రిలేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభా శంకర్, డి ఈ సాయినాథ్ గౌడ్, ఏఈ వినీల్ కుమార్ గౌడ్, మేనేజర్ క్రాంతి కుమార్, ఆర్వో కిషోర్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, జే ఏవో సుమలత కార్యాలయ సిబ్బంది వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పెళ్లి వేడుకలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి నియోజక వర్గం, సదాశివపేట పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ నందు జరిగిన శ్రీమతి. శ్రీ. జైరామ్ భారతి లక్ష్మణ్ బాబుగార్ల కుమార్తె వర్ష - అనికేత్ ల వివాహ వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో, ఆనందంగా అట్టహాసాల తో సాంప్రదాయ పద్ధతిలో పెళ్లి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో సదాశివపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీరాజ్, శ్రీనివాస్, జగదీష్, శ్రీశైలం బండిరాజు, తాలెల్మ రాము, బండి రాజు, రాగం అనిల్, పరమేష్, సోమ శంకర్, మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎంఐఎం గెలుపుకు నాయకుల ప్రత్యేక ప్రార్థనలు

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 7): బీహార్ ఎన్నికల్లో బరిలో నిలిచిన ఎంఐఎం అభ్యర్థులు గెలుపొందాలని కోరుతూ ఎంఐఎం నాయకులు ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం ఎంఐఎం జిల్లా జాయింట్ సెక్రటరీ, నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్కే.గుల్షన్ ఆధ్వర్యంలో స్థానిక జామే మస్జీద్ వద్ద నిజామ్ షహీద్ దర్గాలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్కే.గుల్షన్ మాట్లాడుతూ బీహార్ ఎన్నికల్లో బరిలో నిలిచిన 25 మంది పార్టీ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని దర్గాలో ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ.సర్తాజ్‌హుసేన్, షేక్ రుమాన్, ఎండీ.అజహర్, ఎండీ.అమేర్ హుసేన్, సయ్యద్ ఖాదర్, ఎండీ.జాకీర్, ఎండీ.రెహన్, ఎండీ.ముబీన్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి పాల్గొన్నారు.



# తాండూరు - సంగారెడ్డి రహదారిపై గుంతలు మూయించాలి...

- గాజీపూర్ మాజీ సర్పంచ్ వీరప్ప
- గుంతవద్ద నిరసన ... గుంతను మూసి వేత



పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 07)ః తాండూరు -సంగారెడ్డి ప్రధాన రహదారిపై తాండూరు నుండి కోటపల్లి వరకు పడిన గుంతలను ముయించాలంటు శుక్రవారం పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ తలారీ వీరప్ప అధ్వర్యంలో యువకులు రోడ్డు పై పడిన గుంతల వద్ద నిరసన తెలిపి, బైఠాయించారు. తాండూరు నుండి సంగారెడ్డి వరకు ప్రధాన రహదారిపై పడిన గుంతలను ప్రభుత్వం వెంటనే మూయించాలని డిమాండ్ చేశారు.బుద్దారం నుండి గాజీపూర్ వరకు అడుగడుగున గుంతలు పడి, గాజీపూర్ కల్వర్టు పడిన గుంతలు ప్రమాదంగా మారడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడటంతో పాటు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పలువురు వాపోయారు. రాత్రి పూట ప్రయాణం చేయాలంటే భయందోళనకు గురవుతున్నామని అంటున్నారు. చిన్న పాటి వర్షం చినుకులు పడిన ప్రయానం నరకంగా ఉంటుందని , ఈ విషయాన్ని సంబందిత అధికారులకు, పాలకులకు విన్న వించిన ఫలితం లేదని అంటున్నారు. సుమారు రెండేళ్ల నుండి కందనెల్లితండా నుండి కోటపల్లి వరకు అడుగడుగున గుంతలు పడి, రోడ్డు అధ్వాన స్థితికి చేరుకున్న కనీసం మ్మరమ్మత్తులు చేయక పోవడం సిగ్గు చేటని అంటున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే స్పందించి తాండూరు- సంగారెడ్డి



ప్రధాన రహదారిని వెంటనే బాగుచేయాని గాజీపూర్ గ్రామ ప్రజలు, యువకులు కోరుతున్నారు.

**గుంతను మూయించిన మాజీ సర్పంచ్ ...**

పెద్దేముల్ మండల గాజీపూర్ పెట్రోల్ బంక్ వద్ద తాండూరు-సంగారెడ్డి ప్రధాన రహదారిపై ప్రమాదంగా పడిన గుంతను గాజీపూర్ మాజీ సర్పంచ్ తలారీ వీరప్పతో పాటు యువకులు కలసి ప్రమాదంగా ఉన్న గుంతను మూయించారు. సుమారు నెల రోజుల నుండి గుంత పడిన ఎవరు పట్టించుకోక పోవడం ఎంత వరకు న్యాయ మంటున్నారు. ప్రమాదంగా ఉన్న గుంతపై కొంత కాలంగా ప్రయాణికులు గుండ్లు పెట్టిన ఎవరు పట్టించుకోక పోవడంతో శుక్రవారం రోడ్డు వెక్కి నిరసన తెలపడం జరిగిందన్నారు. అయిన అధికారులు ఎవరు పట్టించుకోక పోవడంతో యువకులు కలసి దానిని మేయించారు. ప్రభుత్వం రోడ్ల విషయంలో కనుకరించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైనా విద్యను అందివ్వాలి : మర్పల్లి ఎంఇఓ కే.అంజిలయ్య





మర్పల్లి మేజర్‌న్యూస్ (నవంబర్07)విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందివ్వాలని మర్పల్లి ఎంఇఓ కే అంజిలయ్య అన్నారు.ఎంఇఓ మండలంలోని కొత్లాపూర్ పాఠశాలనుతనిఖి చేశారు,రికార్డులను పరిశీలించారు,అనంరం 150 వ వందేమాతర గీతం పాఠశాలలో ఆలపింప జేశారు.అనంతరం ఉపాద్యాయులకు పలు సూచనలు చేశారుఎఫ్ఎల్ఎం పద్దతిన విద్యార్థులకలకు అర్థమయ్యే విదంగా శిక్షణ ఇవ్వాలనీ ఆయన సూచించారు .భౌతిక శాస్త్రం 9వ తరగతి ఉపాద్యాయుని చేత విద్యార్థులకు పాఠం భోధింప చేశారు.వారిని అభినందించరు అనంతరం మధ్యాహ్న భోజనం రిజిష్టర్‌లను పరిశీలించారు విద్యార్థులకు మద్యాహ్న భోజనం నాణ్యతగా రుచికరంగా వండాలనీ వంట వారిని ఆదేశించరు.విద్యార్థులకు మద్యాహ్న భోజనం ఎంఇఓ వడ్డించారు.ఎఫ్.ఏ-1,ఎఫ్ ఏ-2,యస్ ఏ 1 పరిక్షల రిజిష్టర్‌లను తనిఖిచేశారు.పిరియడ్ ప్లాన్‌ను,విద్యార్థుల నోట్ బక్సును ఆయన పరిశీలించారు.ఉపాద్యాయులకు లెస్సన్ ప్లాన పై పలు సూచనలు చేసినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు,ఉపాద్యాయులు పాల్గోన్నారు..

## బాలాపూర్ బస్తీలో నీటి సమస్య పరిష్కారం

**"కిచెన్నగారి లక్ష్మారెడ్డి తక్షణ స్పందనతో బోర్ వెల్ మరమ్మత్తు"**

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 07):
మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్, బాలాపూర్ బస్తీలో గత రెండు నెలలుగా పనిచేయకుండా ఉన్న బోర్ వెల్‌ను మరమ్మత్తు చేయడం జరిగింది.
స్థానిక ప్రజలు తీవ్రమైన నీటి కొరతతో ఇబ్బంది పడుతుండగా, ఈ సమస్యను టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు,15వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బాల్ నింగని జంగయ్య మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కిచెన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.
కిచెన్నగారి లక్ష్మారెడ్డి తక్షణ ఆదేశాలు కమిషనర్, డి.ఇ.ల సమన్వయ చర్యలు
జంగయ్య విజ్ఞప్తికి వెంటనే స్పందించిన లక్ష్మారెడ్డి
బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్ డిప్యూటీ ఇంజనీర్ (డి.ఇ.) లను ఆదేశించి, బోర్ వెల్‌ను తక్షణమే మరమ్మత్తు చేయించారు.దీంతో గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా పునరుద్ధరించబడిందిని వారు అన్నారు.నీటి సమస్య పరిష్కారమవడంతో స్థానికులు కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి కి, కమిషనర్ కి, డి.ఇ. కి



హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ బాల్ నింగని జంగయ్య,
మహేశ్వరం నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారాగారి శ్రీధర్,
కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీరుడి శ్రీరాములు, కప్పాటి ఆంజనేయులు, పగడాల ఉమేష్, అలాగే బస్తీ వాసులు పాల్గొన్నారు.

## హైజంప్‌లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని కీర్తన



పెద్దేముల్, మేజర్ న్యూస్ (నవంబర్ 07)ః 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పూర్వ రంగారెడ్డి జిల్లా (వికారాబాద్ , మేడ్చల్ మరియు రంగారెడ్డి) స్థాయి, సరూర్ నగర్ క్రీడాప్రాంగణంలో నిర్వహించారు. ఈ అథ్లెటిక్స్ పోటీలలో భాగంగా 14 సంవత్సరాలలోపు బాలికల హైజంప్ విభాగంలో కెజిబివి పెద్దేముల్‌లో 8వ తరగతి చదువుతున్న రేగొండి గ్రామ విద్యార్థిని కె.కీర్తన ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉపాధ్యాయుబృందం హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని ఈ స్థాయికి ఎదిగడానికి కృషి చేసిన వ్యాయామ విద్య ఉపాధ్యాయురాలు గోపికకి శుభాభినందనలు తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు కూడా ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

## ఎంపీడీవో కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన



కొడంగల్, మేజర్‌న్యూస్ (నవంబరు 7): జాతీయ గేయం వందేమాతరం స్వరపరచి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది శుక్రవారం వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ బంకింగ్‌చంద్ర చటర్జీ రాసిన వందేమాతరం గేయం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. దేశ ప్రజలందరూ వందేమాతరం ఆలపించాలని ప్రధాని మోదీ పిలుపు మేరకు తాము ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాములు, టెక్నికల్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, వివిధ గ్రామాల క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించవద్దు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వారసత్వ రాజకీయాలకు కాలం చెల్లిందనీ, అటువంటి రాజకీయాలను ప్రజలు ప్రోత్సహించవద్దని సిటిజన్స్ ఫోరం తెలంగాణ , జన్ సేవా సంఘ్ నేతలు పేర్కొన్నారు. శుక్రవారం సిటిజన్స్ ఫోరం నేతలు రిటైర్డ్ ఐ జి పి ఆకుల నరసింహ, సామాజిక కార్యకర్త నూతి చలపతి, జన్ సేవా సంఘ్ నేతలు ఆర్పీసింగ్ , భినీత్ సింగ్ లు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియాతో మాట్లాడారు. జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు అత్యధిక సంఖ్యలో పాల్గొని విలువలు కలిగిన నేతను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల కోసం పనిచేసే నేత ఎన్నికైనప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్యం ప్రభుత్వాలే నిర్వహించాలని కోరారు. పాలకులకు ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉండాలని పేర్కొన్నారు. అవినీతి, బందు ప్రీతి లేని నాయకులు సమాజానికి అవసరమని అన్నారు. దేశం పట్ల ప్రజా ప్రతినిధులకు భక్తి ఉండాలని సూచించారు. కుల, మతాలు లేని సమాజ నిర్మాణం జరిగిన నాడు ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేటువంటి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## 9న సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఈనెల 9న ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తు న్నామని మల్కాజిగిరి శాఖ, భారత్ భారతి సంస్థ ప్రతిని ధులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం సంస్థ సౌత్ ప్రబారి డాక్టర్ మీనాక్షి పద్మనాబన్ ఇతర ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. సికింద్రాబాద్ , తిరుమలగిరి ప్రాంతంలోని లాల్ బజార్ సమీపానగల అయ్యప్ప దేవస్థానంలో ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. వందేమాతరం ఆవిర్భవించి నేటికీ 150 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ వేడుకలు కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ రాష్ట్రాల నుంచి దాదాపుగా 150 మంది కళాకారులు తమ రాష్ట్ర నృత్యాలను ప్రదర్శించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ నాయర్ సేవా సొసైటీ చైర్మన్ కర్నాట్ సుదర్శన్ జి హాజరవుతున్నట్లుగా వెల్లడించారు. అందరూ పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.